
సాక్షి అనంతపురం

శనివారం । 27 । జనవరి । 2024



ఉద్యోగుల పక్షపాతి సీఎం జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగుల పక్షపాతి అని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. 8లో



టమాట కిలో రూ.16

కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.16 ప్రకారం పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.12 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం

34.8°/ 16.6°

జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి వాతావరణం కొనసాగింది. ఆగ్నేయం దిశగా గాలులు గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వీచాయి.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్







అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 75వ గణతంత్ర వేడుకల్లో త్రివర్ణ పతాక రంగులు ప్రతిబింబించేలా నీళ్లతో అగ్నిమాపక సిబ్బంది విన్యాసం, పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి   సైనిక దుస్తుల్లో చిన్నారుల ప్రదర్శన

అగ్రస్థానంలో నిలుపుదాం

- త్రికరణశుద్ధితో జిల్లా అభివృద్ధికి కృషి
- సంక్షేమ ఫలాలను పేదల దరి చేరుద్దాం
- గణతంత్ర వేడుకల్లో అధికారులకు కలెక్టర్ పిలుపు



వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే అనంత, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం తదితరులు



జిల్లా ప్రగతిని వివరిస్తున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: అభివృద్ధి పథంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు త్రికరణశుద్ధితో సమష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ గౌతమి అధికారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. సాయుధ దళాల పరేడ్ వీక్షించి.. గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, సమర యోధులకు, ప్రముఖులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం, భారత రాజ్యాంగం కోసం కృషి చేసిన త్యాగధనులు, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా ప్రగతి గురించి వివరించారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సంక్షేమ ఫలాలు పేదల దరి చేర్చేందుకు, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా యంత్రాంగానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్సార్ పింఛను కానుక ద్వారా అవ్వా తాతలు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 2,94,232 మంది పింఛన్‌దారులకు రూ.712.32 కోట్లు అందించామన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు 2019 వరకు బ్యాంకుల్లో ఉన్న రుణాన్ని మాఫీ చేసే బృహత్ కార్యాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 31,360 స్వయం సహాయక సంఘాల్లోని 3,08,160 మంది సభ్యులకు నాలుగు విడతల్లో రూ.948.37 కోట్లు జమ చేసి రుణ విముక్తుల్ని చేసినట్లు వివరించారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా 2023–24 ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో 1,913 మంది లబ్ధిదారులకు రూ14.73 కోట్లు అందించామని తెలిపారు.

మహిళలకు తోడ్పాటు

వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు మూడు విడతల్లో 1,48,163 మందికి రూ.789 కోట్లు అందించామన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లోని 31,868 స్వయం సహాయక సంఘాలకు రూ.42.95 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని 10,318 సంఘాలకు రూ.18.64 కోట్లు అందజేశామన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా 2023 డిసెంబరు నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని 19,040 సంఘాలకు రూ.1,197 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని 4,130 సంఘాలకు రూ.487.16 కోట్లను మంజూరు చేశామని చెప్పారు.

చిరువ్యాపారులకు ప్రోత్సాహం...

జగనన్నతోడు పథకం కింద ఇప్పటి వరకు తోపుడు బండ్లు, వీధి వ్యాపారాలు, చిరువ్యాపారాలు చేసుకునే 30,314 మందికి రూ.37.24 కోట్లు సున్నావడ్డీ రుణాలు అందించినట్లు వివరించారు.

బడుగుల సంక్షేమానికి ఇతోధిక సాయం

జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 90 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి కోసం రూ.5.17 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా వసతి దీవెన, విద్యా దీవెన కింద 42,234 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులకు ఈ ఏడాది రూ.124.60 కోట్లు ఖర్చు చేశామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గత ఏడాది 120 మంది రైతులకు 238 ఎకరాలకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించామన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఐదుగురు విద్యార్థులకు రూ.1.02 కోట్లు విడుదల చేశామన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధనకు సర్కార్ అండ

పేద ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ గౌతమి తెలిపారు. వైఎస్సార్ కాపునేస్తం, ఈబీసీ నేస్తం పథకాల కింద 2019 నుంచి నాలుగు విడతల్లో 57,900 మంది లబ్ధిదారులకు రూ.86.85 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. వైఎస్సార్ వాహన మిత్ర కింద 8,806 మందికి రూ.8.80 కోట్ల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద నాలుగు విడతల్లో 54,961 మంది లబ్ధిదారులకు రూ.54.96 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద ఈ ఏడాది 9,150 మంది చేనేత కుటుంబాలకు రూ.21.96 కోట్లను వారి ఖాతాల్లోకి జమ చేశామన్నారు. చేనేత ముద్ర పథకం కింద 504 మందికి రూ.5.43 కోట్లను బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేశామని చెప్పారు.

మహిళా శిశు సంక్షేమానికి...

జిల్లాలో 2,302 అంగన్‌వాడీ కేంద్రాల్లో గత ఏడాది డిసెంబరు నాటికి రూ.41.43 కోట్లతో 1,67,467 మందికి పౌష్టికాహారం అందించామని కలెక్టర్ గౌతమి తెలిపారు. శిశు మరణాలు, పోషకాహార లోపం నివారణకు పిల్లలకు ప్రత్యేక పోషణ, హైరిస్క్ గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ, వైద్యసేవలు అందేలా చూస్తున్నామన్నారు.

వైద్యారోగ్యానికి పెద్దపీట

వైద్య, ఆరోగ్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద మొదటి దశలో 542 శిబిరాలు నిర్వహించి 2.06 లక్షల మందికి వైద్య సేవలందించామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద జిల్లాలో 6.40 లక్షల కుటుంబాలకు వైద్యమందించామన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద 28,653 మంది అవ్వాతాతలకు కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో 17,620 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని, 5,900 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించామని వివరించారు.

పేదల సొంతింటి కల సాకారం

'నవరత్నాలు... పేదలందరికీ ఇళ్లు' పథకం కింద జిల్లాలో రూ.1,370 కోట్లతో 76,170 గృహాల నిర్మాణం చేపట్టి, ఇప్పటి వరకు 25,018 ఇళ్లను పూర్తి చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా పనులు

జిల్లాలో అభివృద్ధి లక్ష్యంగా వివిధ పనులు చేపట్టామని కలెక్టర్ గౌతమి తెలిపారు. జలకళ పథకం కింద రూ.1.36 కోట్లతో 1,520 బోరు బావులు తవ్వించామన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కింద 606 సచివాలయాల పరిధిలో రూ.110 కోట్లతో 3,230 పనులు మంజూరు చేశామన్నారు. రూ.217 కోట్లతో 341 సచివాలయ భవనాలు, 294 ఆర్బీకేలు, 196 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, 64 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేశామన్నారు. రూ.30.50 కోట్లతో 89 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, రూ.13 కోట్లతో 32 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా రూ.63.10 కోట్లతో 126,94 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఆర్అండ్‌బీ ద్వారా రూ.240.48 కోట్లతో 248 కిలోమీటర్ల రోడ్లు, వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. పలు పథకాల లబ్ధిదారులకు ఆస్తులు పంపిణీ చేశారు. గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్పీ అన్బురాజన్, జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్టీటీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానంగా యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'నింగి వంగి... నేల పొంగి' జానపద పాటకు చేసిన నృత్యప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. పోలీసు హెడ్ క్వార్టర్‌లోని రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ చిన్నారులు పాట్రియేటిక్ మ్యూజిక్‌తో నృత్యప్రదర్శన, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, కూడేరు కస్తూర్బా బాలికా విద్యాలయాల విద్యార్థినులు, అనంతపురం విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



విద్యకు అధిక ప్రాధాన్యత

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ చెప్పారు. అమ్మఒడి ద్వారా రూ.13 వేలు చొప్పున ఈ ఏడాది 2,13,390 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ.277.41 కోట్లు అందించామన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 46,620 మంది విద్యార్థులకు బైజూస్ కంటెంట్లతో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మనబడి నాడు–నేడు కింద 1,703 పాఠశాలల్లో పనులకు రూ.626.81 కోట్ల అంచనాలతో సిద్ధం చేశామన్నారు. ఇప్పటి వరకు 609 పాఠశాలల్లో రూ.380 కోట్ల ఖర్చుతో పనులు పూర్తిచేశామన్నారు. 860 పాఠశాలల్లో 3,170 ఐఎఫ్‌పీ ప్యానళ్లు ఏర్పాటు చేశామన్నారు. జగనన్న విద్యా కానుక కింద 2,25,688 మంది విద్యార్థులకు రూ.52 కోట్లతో కిట్లు పంపిణీ చేశామన్నారు.

రైతులకు అండగా నిలుస్తూ...



జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వ ప్రకటించిందని, 1.60 లక్షల మంది రైతులకు రూ.251.20 కోట్లతో పెట్టుబడి రాయితీ కోసం ప్రతిపాదనలు పంపించామని కలెక్టర్ వెల్లడించారు. వైఎస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్ కింద ఈ ఏడాది 2.94 లక్షల కుటుంబాలకు రూ.337.54 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద ఖరీఫ్‌కు గాను 1.40 లక్షల మంది రైతులకు రూ.218 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రూ.980 కోట్లతో హై ఓల్టేజీ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 12,500 హెక్టార్లు లక్ష్యంగా 9,314 మంది రైతులకు 11,375 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్, స్ప్రింక్లర్ల సరఫరాకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. రూ.9.62 కోట్లతో నూతన పండ్ల తోటల విస్తరణ, రక్షిత సేద్యం, ఇతర ప్రోత్సాహకాలను అందించామన్నారు. రూ.1.48 కోట్లతో కూరగాయల పంటల సాగుకు చర్యలు తీసుకున్నామన్నారు. మత్స్యశాఖ ద్వారా నాలుగు జలాశయాలు, 49 చెరువులతో పాటు 13,613 హెక్టార్ల విస్తీర్ణంలో చేపల సాగు చేపడుతున్నామన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం

- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు అనంత, శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తదితరులు

అనంతపురం కార్పొరేషన్: మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ ఇవాళ మనం స్వేచ్ఛా వాయువు పీల్చగలుగుతున్నామంటే అది మహనీయుల పోరాట ఫలితమేనన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ–వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమం– ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. మాలగుండ్ల శంకరనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి– సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముందుకు తీసుకెళ్తోందన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మేయర్ వసీం మాట్లాడుతూ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అనుగుణంగా సీఎం జగన్ బడుగులకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పించారన్నారు. పైలా నరసింహయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నదీమ్, రంగన్న, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లిఖిత, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, సైపుల్లాబేగ్, నాయకులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతకుంట మధు, రాధా యాదవ్, భూమిరెడ్డి జాహ్నవి, లక్ష్మీదేవి, శోభారాణి, శోభాబాయి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బండారు శ్రావణి ఇన్‌చార్జ్ కాదు

- ఝలక్ ఇచ్చిన పరిశీలకులు



మాట్లాడుతున్న బీద రవిచంద్ర యాదవ్

శింగనమల: శింగనమల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణికి ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు గుర్రప్ప నాయుడు, జోనల్ ఇన్‌చార్జ్ బీద రవిచంద్ర యాదవ్ ఝలక్ ఇచ్చారు. ఆమె పార్టీ ఇన్‌చార్జ్ కాదనడంతో విస్తుపోవడం కార్యకర్తల వంతైంది. శుక్రవారం అనంతపురంలో శింగనమల నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశాన్ని ద్విసభ్య కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కొందరు బండారు శ్రావణి అంశాన్ని ప్రస్తావించారు. ఆమె ఇన్‌చార్జ్ పేరుతో నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని గుర్తు చేశారు. రవిచంద్ర యాదవ్ స్పందిస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బండారు శ్రావణి లేదని, పార్టీ వ్యవహారాలన్నీ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నామని చెప్పారు. శింగనమల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ఇంకా ఎవరినీ ప్రకటించలేదన్నారు. శ్రావణితో పాటు ఇతరులు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ద్విసభ్య కమిటీ, పార్టీ పరిశీలకులకు తెలియకుండా అభ్యర్థిని ఎంపిక చేయడం జరగదన్నారు.

జిల్లాలో 'జగనన్న పాల వెల్లువ'

- ఫిబ్రవరి నుంచి మొదలు కానున్న పాల సేకరణ
- 6 మండలాల్లోని 55 ఆర్బీకేల పరిధిలో తొలివిడత సేకరణ
- 114 గ్రామాల నుంచి 16 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యం
- ప్రైవేట్ డెయిరీల కన్నా లీటర్‌పై అదనంగా రూ.5 నుంచి రూ.10



అనంతపురం అగ్రికల్చర్: పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే శ్రీ సత్యసాయితో పాటు పలు జిల్లాల్లో విజయవంతంగా అమలవుతున్న 'జగనన్న పాల వెల్లువ' కార్యక్రమం అనంతపురం జిల్లాలోనూ అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మార్కెట్‌లో పాడి రైతుల కష్టాన్ని తక్కువ ధరతో దోచుకుంటున్న ప్రైవేట్ డెయిరీల ఆట కట్టించడానికి ప్రఖ్యాత రైతు సహకార డెయిరీగా పేరున్న 'అమూల్' సహకారంతో 'పాల వెల్లువ'కు శ్రీకారం చుట్టింది.

ఫిబ్రవరి నుంచి పాల సేకరణ

'జగనన్న పాల వెల్లువ' కార్యక్రమంలో భాగంగా తొలివిడతలో అనంతపురం రూరల్, బుక్కరాయసముద్రం, ఆత్మకూరు, రాప్తాడు, బుక్కరాయసముద్రం, యల్లనూరు మండలాల పరిధిలో ఫిబ్రవరి నెల నుంచి పాల సేకరణ మొదలు కానుంది. 55 ఆర్బీకేల పరిధిలో 114 గ్రామాల నుంచి రోజువారీ కనీసం 16 వేల లీటర్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం తొమ్మిది పాల సేకరణ రూట్లు తయారు చేశారు. అలాగే కొర్రపాడు, రాచానపల్లి ప్రాంతాల్లో రెండు బల్క్ మిల్క్‌కూలింగ్ (బీఎంసీ) సెంటర్లు సిద్ధం చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మహిళా పాడి రైతులను గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి.. వారి ద్వారా బ్యాంకుల్లో అకౌంట్లు ఓపెన్ చేయించారు. గ్రామాల్లో పాల సేకరణ, నాణ్యత కోసం ఏఎంసీలు, వేయింగ్‌మిషన్, అనలైజర్ తదితర సేకరణ సామగ్రి అందించారు.

నాణ్యతను బట్టి ధరలు

పాల నాణ్యతను బట్టి ఆవు పాలు రూ.40 నుంచి 50, గేదె పాలు రూ.75 నుంచి రూ.85 వరకు ధరలు ఉంటాయని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం, డెయిరీ అధికారి నారాయణమ్మ తెలిపారు. వెన్న శాతం, అందులో ఘన పదార్థం ఆధారంగా ధర ఇస్తూ పది రోజులకోసారి అంటే నెలకు మూడు సార్లు నేరుగా అకౌంట్లలోకి సొమ్ము జమ చేస్తారన్నారు. ఏ రకంగా చూసినా ప్రైవేట్ డెయిరీలు ఇస్తున్న ధరల కన్నా లీటర్‌పై రూ.5 నుంచి రూ.10 వరకు పెరుగుదల ఉంటుందన్నారు. దశల వారీగా మరికొన్ని మండలాలు, గ్రామాలను ఎంపిక చేసి 'జగనన్న పాల వెల్లువ' అమలు చేయనున్నట్లు తెలిపారు. 'జగనన్న పాల వెల్లువ'లో భాగస్వాములైన మహిళా రైతులకు డీసీసీబీ, ఇతర బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కూడా ఉంటుందని చెప్పారు.

38 మంది ఎంపీడీఓల బదిలీ



అనంతపురం సిటీ: ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 38 మంది ఎంపీడీఓలు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. వారిలో 23 మంది కర్నూలు జిల్లాకు, 15 మంది వైఎస్సార్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లుగా ఒకే జిల్లాలో పని చేసిన వారితో పాటు సొంత జిల్లా కలిగిన వారిని కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బదిలీ చేశారు.

'అనంత'కు 35 మంది ఎంపీడీఓల రాక

కర్నూలు జిల్లాకు చెందిన 42 మంది ఎంపీడీఓలను ప్రభుత్వం బదిలీ చేసింది. వారిలో 35 మందిని ఉమ్మడి అనంతపురం జిల్లాకు, మిగిలిన ఏడుగురిని వైఎస్సార్ జిల్లాకు బదిలీపై పంపారు. వీరందరికీ ఆయా జిల్లాల కలెక్టర్లు మండలాలు కేటాయిస్తారు.

క్లుప్తంగా

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతి చెందిన వ్యక్తి

గుంతకల్లు: గుంతకల్లు–మద్దికెర సెక్షన్‌లో మల్లప్పగేట్ రైల్వేస్టేషన్ సమీపంలోని రైలు పట్టాలపై ఓ గుర్తుతెలియన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు జీఆర్‌పీ ఎస్‌ఐ మహేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. మృతిని వయస్సు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటాయన్నారు. ఎడమ చేతిపై పులిబొమ్మ, స్టార్ గుర్తులుతో పాటు ఎన్‌బీకే అని, కుడి చేత మీద అమ్మా అని కన్నడ అక్షరాల్లో పచ్చబొట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇతను రైలు ఢీకొని మృతి చెందినట్లు ఆనవాళ్లు బట్టి తెలుస్తోందన్నారు. ఇతన్ని గుర్తు పడినట్లు అయితే 9440627667, 9866144616 నంబర్లు సంప్రదించాలని కోరారు.

ఉద్యోగుల పక్షపాతి సీఎం జగన్


కారుణ్య నియామక ఉత్తర్వులు అందుకున్న వారితో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. ఉద్యోగుల హక్కులు కాపాడటమే కాకుండా, వారిని ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పని చేస్తూ చనిపోయిన ఉద్యోగుల వారసులు 12 మందికి కారుణ్య నియామకాల కింద కార్యాలయ సబార్డినేట్లుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ.. గ్రూపులు, యూనియన్లకు దూరంగా ఉంటూ ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉద్యోగులు కార్యోన్ముఖులు కావాలని కోరారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారందరికీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి శుభాకాంక్షలు తెలిపారు. కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. డిప్యూటీ సీఈఓ లలితబాయి, జెడ్పీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మర్తాడు షేక్ రఫీ పాల్గొన్నారు.

కొత్త జంటలకు ఆశీర్వాదం



అనంతపురం అర్బన్: వివాహం చేసుకుని వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం కింద లబ్ధిపొందిన నూతన జంటలు గణతంత్ర దినోత్సవ వేడుకలో ఆకర్షణగా నిలిచాయి. మూడు జంటలను కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆశీర్వదించారు.

ఆకట్టుకున్న శకటాలు


ప్రథమ స్థానం దక్కించుకున్న డీఆర్‌డీఏ- వైఎస్సార్ క్రాంతి పథం శకటం


ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యాశాఖ శకటం

అనంతపురం అర్బన్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలో వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం అనంతపురం నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో డీఆర్‌డీఏ- వైఎస్సార్ క్రాంతి పథం శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. ద్వితీయ బహుమతి విద్యాశాఖ శకటానికి, తృతీయ బహుమతి వైద్యారోగ్యశాఖ శకటాలు సాధించాయి. అగ్నిమాపకశాఖ ప్రత్యేకంగా నిర్వహించిన త్రివర్ణ ప్రదర్శన ఆకట్టుకుంది.


తృతీయస్థానంలో నిలిచిన వైద్యారోగ్యశాఖ శకటం

ఉత్తమ సేవలకు పురస్కారం


గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత

అనంతపురం అర్బన్: గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 26 మంది జిల్లా అధికారులు, 350 మంది అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సేవా అవార్డును ప్రదానం చేశారు. అనంతపురం నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఈ మేరకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

- శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ
- గురుస్వామిశెట్టి, డీఐపీఆర్‌ఓ
- రూప్లానాయక్, జిల్లా సర్వే, ల్యాండ్స్ రికార్డ్స్ ఆఫీసర్
- అశోక్‌కుమార్, జిల్లా గణాంక అధికారి
- మధుసూదన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ
- కుష్బూ కొఠారి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి
- ఉమామహేశ్వరమ్మ, అగ్రికల్చర్ జేడీ
- వీర్రాజు డీటీఓ
- శోభారాణి డీఎస్‌ఓ
- సుబ్రమణ్యం, జేడీ, పశుసంవర్ధకశాఖ
- నరసింహారెడ్డి, పీడీ, హౌసింగ్
- శ్రీదేవి, పీడీ, ఐసీడీఎస్
- రవిశంకర్, ఆరోగ్యశ్రీ, జిల్లా కో ఆర్డినేటర్
- నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా టూరిజంశాఖ అధికారి
- కిశోర్‌రెడ్డి, ఈఈ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు
- సత్యరాజ్, ఎల్‌డీఎం
- ఫిరోజ్ ఖాన్, పీడీ, ఏపీఎంఐపీ
- విజయలక్ష్మి, పీడీ, మెప్మా
- దేశేనాయక్, ఎస్‌ఈ, హెచ్ఎన్ఎస్ఎస్
- భాగ్యరాజ్, ఎస్ఈ, పంచాయతీరాజ్
- ఓబుళరెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ
- విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
- పుణ్యవతి, సూపరింటెండెంట్, కలెక్టర్ కార్యాలయం
- ఎస్.బి. భాస్కర్, తహసీల్దార్, ఎన్నికల అధికారి
- వెంకట్రామిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సివిల్ సప్లయ్
- సుమన జయంతి, డీఎల్‌పీఓ
- పి.సిలార్ ఖాన్, హెడ్ వార్డర్ (జిల్లా జైలు)
- సంజీవరెడ్డి, కలెక్టర్ సీసీ
- బాల బయన్న, చీఫ్ హెడ్ వార్డర్ (జిల్లా జైలు)
- ఖరీముల్లా బాషా, డిప్యూటీ జైలర్
- ఎం.లక్ష్మీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వీసీ, అహుడా
- రఘు రాములు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్
- కేసీ నటరాజ, సైంటిస్ట్
- విజయభాస్కర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ
- రామకృష్ణ, అడిషనల్ ఎస్పీ, సెబ్
- శివారెడ్డి, అనంతపురం రూరల్ డీఎస్పీ
- నర్సింగప్ప, గుంతకల్లు డీఎస్పీ
- శ్రీనివాసులు, కళ్యాణదుర్గం డీఎస్పీ
- సీ.ఎం. గంగయ్య, తాడిపత్రి డీఎస్పీ
- ఆంథోనప్ప, అనంతపురం దిశ డీఎస్పీ
- మునిరాజ, ఏఆర్ డీఎస్పీ అనంతపురం
- గ్రంధి వెంకటేష్, ఆర్డీవో, అనంతపురం
- ధరణి కిశోర్, అనంతపురం త్రీటౌన్ సీఐ
- నరేంద్ర రెడ్డి, ఇటుకలపల్లి సీఐ
- రామకృష్ణారెడ్డి, అనంతపురం రూరల్ సీఐ
- ప్రవీణ్‌కుమార్, ఉరవకొండ రూరల్ సీఐ
- రామసుబ్బయ్య, గుంతకల్లు వన్‌టౌన్ సీఐ
- హరినాథ్, కళ్యాణదుర్గం సీఐ
- శంకర్‌రెడ్డి, యాడికి సీఐ
- వెంకటనాగరాజు, కళ్యాణదుర్గం రూరల్ సీఐ
- లక్ష్మికాంత్‌రెడ్డి, తాడిపత్రి సీఐ
- ఇందిర, స్పెషల్ బ్రాంచ్ సీఐ, అనంతపురం
- జాకీర్ హుస్సేన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, అనంతపురం
- విశ్వనాథ్ చౌదరి, డీసీఆర్‌బీ సీఐ, అనంతపురం
- జీటీ నాయుడు, కోర్టు మానిటరింగ్ సీఐ, అనంతపురం
- సాయి ప్రసాద్, విజిలెన్స్ సీఐ, అనంతపురం
- దేవానంద్, సీఐ, పోలీసు కంట్రోల్ రూమ్, అనంతపురం
- జాకీర్ హుస్సేన్, సీఐ సైబర్ క్రైం, అనంతపురం
- ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్
- సోమశేఖర్, డిప్యూటీ తహసీల్దార్
- జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్, డీసీఎస్‌ఓ
- గౌసియ, హార్టికల్చర్ అధికారి, కంబదూరు
- రామాంజనేయులు, హార్టికల్చర్ అధికారి
- రమణప్ప, డబ్ల్యూడీసీ సూపరింటెండెంట్
- జగదీశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్
- రవికాంత్, సూపరింటెండెంట్, ఎస్పీ వెల్ఫేర్
- రవి, అగ్రికల్చర్ ఏడీ, అనంతపురం
- ఆర్. సుధాకర్ రెడ్డి, అడిషనల్ పీడీ, డ్వామా
- శ్రీధర్, ఈఈ, ట్రాన్స్‌కో
- శ్రీనివాసులు, సూపరింటెండెంట్, ఫిషరీస్
- కృష్ణయ్య, ఈఓ, ఎండోమెంట్, పామిడి
- విజయ్ కుమార్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి
- చంద్రశేఖర్, లా ఆఫీసర్ ఆర్టీసీ
- రాజేంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్, ఆర్టీసీ
- వనజాక్షి, నోడల్ ఆఫీసర్, ఐసీడీఎస్ పీడీ కార్యాలయం
- నాగరత్నమ్మ, ఏడీ, మెడికల్ కళాశాల
- రామస్వామి, హెచ్ఓడీ, జీజీహెచ్
- సుశీల దేవి, స్టాఫ్ నర్సు
- గిరిధర్, సూపరింటెండెంట్, డ్వామా


ఎస్పీ అన్బురాజన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న పోలీసు జాగిలం


గణతంత్ర వేడుకల్లో దిశ పోలీసుల ప్రదర్శన

డివిజన్‌ను అభివృద్ధి పట్టాలపై నడుపుదాం

• డీఆర్ఎం వినీత్‌సింగ్


జెండా ఆవిష్కరించి గౌరవవందన చేస్తున్న డీఆర్ఎం వినీత్‌సింగ్


జీఆర్‌పీ ఎస్పీ చౌడేశ్వరి నుంచి సేవా పతకం అందుకుంటున్న సీఐ నగేష్‌బాబు

గుంతకల్లు: ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేస్తూ గుంతకల్లు డివిజన్‌ను అభివృద్ధి పట్టాలపై నడుపుదామని డీఆర్ఎం వినీత్‌సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైల్వే క్రీడా మైదానంలో గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌పీఎఫ్‌లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనజర్ అరుణ్ కుమార్ జైన్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. రైల్వే హైస్కూల్, చందమామ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం డీఆర్ఎం రైల్వే ఆస్పత్రికి చేరుకుని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డీఎఫ్ఎం అక్కిరెడ్డి, ఆర్‌పీఎఫ్ డివిజనల్ కమిషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో...

స్థానిక జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కే.చౌడేశ్వరీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది నేరాల చేధనలో ప్రతిభ చూపిన పలువురు జీఆర్‌పీ సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇక రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఎంప్లాయీస్ సంఘ్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్, ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో డివిజనల్ అధ్యక్షుడు కురబ గంగాధర్, కోశాధికారి ఇనాయతుల్లా తదితరులు జెండా ఆవిష్కరించారు. ఎంవీఐ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్ రాజాబాబు జెండా ఆవిష్కరించారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు


ఆరోగ్యంగా ఉన్న చిన్నారులు

కళ్యాణదుర్గం రూరల్: ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించిన సంఘటన శుక్రవారం పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. మండలంలోని మల్లికార్జునపల్లికి చెందిన లక్ష్మి, గణేష్ దంపతులకు శుక్రవారం ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. ముగ్గురూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఒకే కాన్పులో ముగ్గురు పుట్టడంతో దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

బాధ్యతతో పని చేస్తేనే మెరుగైన ఫలితాలు

- పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్



మాట్లాడుతున్న పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్ చిత్రంలో ఇంజినీర్లు, సిబ్బంది

అనంతపురం సిటీ: విధి నిర్వహణలో ఉద్యోగులు మరింత బాధ్యతతో పని చేసి, మెరుగైన ఫలితాలు సాధించినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) యమ్మాని భాగ్యరాజ్ అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ, ఎస్టీ ఇంజినీరింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్, డైరీలను జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ చంద్రశేఖర్, డీఈఈలు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, విజయశేఖర్, సూపరింటెండెంట్ గీత, కార్యాలయ ఉద్యోగులు జగన్, శ్రీకాంత్, రాజేశ్వరి, సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



రాప్తాడులో ర్యాలీ నిర్వహిస్తున్న జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

రాప్తాడు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాప్తాడు కెనరా బ్యాంకు మేనేజర్ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంకు మేనేజర్ వెంకట సుబ్బయ్య విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు.

నేడు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ

అనంతపురం కార్పొరేషన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ కార్యక్రమం శనివారం ఉదయం 7:30 గంటలకు నగరంలోని భవానీనగర్ 80 ఫీట్ రోడ్డు నుంచి ప్రారంభం కానుంది.

ఉత్తమ అధికారులకు సన్మానం



ప్రశంసాపత్రం అందుకుంటున్న దృశ్యం

అనంతపురం సెంట్రల్: ఏపీఎస్ ఆర్టీసీలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్ చేతుల మీదుగా ప్రశంసా ప్రత్రాలను అందుకున్నారు. సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ ఆసిఫ్, గంగరాజు, సూపరింటెండెంట్లు నాగార్జున, సాయిప్రసాద్, హాజీబాషా ఆర్‌సీజీ డీఆర్‌కే రెడ్డి, టీటీఐలు బాషా, ముత్యాలు, డిప్యూటీ సూపరింటెండెంట్స్ రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్స్ గజ్జలరెడ్డి, అనిత తదితరులు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు.

అంధ విద్యార్థులకు 'అమ్మ' సాయం



అంధ విద్యార్థులకు కంప్యూటర్ కోర్సు ఫీజు అందిస్తున్న తరిమెల రమణారెడ్డి

అనంతపురం కల్చరల్: అమ్మ సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి అంధ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాడు. స్థానిక అరవింద నగర్‌లోని అంధుల ఆశ్రమానికి చెందిన 20 మంది విద్యార్థులు బీబీఎం, బీకాం కంప్యూటర్స్ చదువుతున్నారు. భవిష్యత్‌లో ఉద్యోగాలు సంపాదించాలంటే కంప్యూటర్ విజ్ఞానం అవసరమని, కోర్సు చేయడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో అమ్మ సంస్థ తరిమెల రమణారెడ్డిని ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన.. ఒక్కో విద్యార్థికయ్యే ఫీజు మొత్తం రూ.4 వేలు చొప్పున రూ.80 వేలు చెల్లించారు. స్థానిక సీవైఈఎస్ సంస్థ ద్వారా అంధ విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి దోహదపడ్డారు.



కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న జేసీ కేతన్‌గార్గ్, చిత్రంలో డీఆర్ఓ గాయత్రిదేవి, ఖజానాశాఖ డీడీ సరళ విజయకుమారి తదితరులు



కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, కమిషనర్ మేఘస్వరూప్ తదితరులు



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమాదేవి

మహనీయుల బాటలో నడుద్దాం



జేఎన్‌టీయూఏలో ఎన్‌సీసీ వలంటీర్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న వీసీ జీవీఆర్ శ్రీనివాసరావు



అనంతపురం సిటీ: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి.చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరులు



పతాకావిష్కరణ చేస్తున్న డీసీసీబీ సీఈవో రామ్‌ప్రసాద్, చైర్‌పర్సన్ ఎం.లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరా



అనంతపురం ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలు



ప్రసంగిస్తున్న ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి



రాప్తాడులో ప్రశంసాపత్రాలతో విద్యార్థులు



ఆత్మకూరులో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేస్తున్న పజాప్రతినిధులు,అధికారులు



ప్రోగ్రాం ఆఫీసర్ సుజాతకు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న డీఎంహెచ్ఓ బ్రమరాంబ దేవి



వైద్య కళాశాలలో జెండావందనం చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్: దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులను అందరూ స్ఫూర్తిగా తీసుకుని, వారి బాటలో నడవాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని జేసీ ఆవిష్కరించారు. డీఆర్ఓ గాయత్రిదేవి, ఖజానాశాఖ డీడీ సరళ విజయకుమారి, సర్వే భూరికార్డుల శాఖ ఏడీ రూప్లానాయక్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ఐకమత్యంతో సాగుదాం

అనంతపురం సిటీ: రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాలవారు ఐకమత్యంతో ముందుకు సాగాలని జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి పిలుపునిచ్చారు. జెడ్పీ కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ సీఈఓ కె.లలితాబాయి, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్, డీఈఈలు రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, గురుమూర్తి, జెడ్పీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మర్తాడు షేక్ రఫీ పాల్గొన్నారు.

- పంచాయతీరాజ్ జిల్లా కార్యాలయం ఎదుట ఎస్ఈ యమ్మాని భాగ్యరాజ్ జెండాను ఎగురవేశారు. డివిజనల్ కార్యాలయంపై ఈఈ చంద్రశేఖర్, సబ్ డివిజన్ కార్యాలయాలపై డీఈఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, రసూల్, క్వాలిటీ విభాగం కార్యాలయం ఎదుట ఈఈ మల్లికార్జునమూర్తి, డీఎల్‌డీఓ చిలంకూరు ఓబుళమ్మ జెండా ఎగురవేశారు.
- రైల్వే స్టేషన్ ఎదుట స్టేషన్ మేనేజర్ మాసినేని అశోక్‌కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ ముందు సీఐ రవిప్రకాశ్, జీఆర్పీ పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ విజయకుమార్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట జీఎం ముజీబ్‌పాషా, డీజీఎం బాలగంగాధర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. తపాలా కార్యాలయంపై పోస్ట్‌మాస్టర్ భానుకుమార్, కార్మిక శాఖ కార్యాలయంపై డీసీఎల్ లక్ష్మీనరసయ్య జెండా ఎగురవేశారు.

దేశానికే సేవ చేయడం మనందరి బాధ్యత

అనంతపురం కార్పొరేషన్: దేశానికే సేవ చేయడం మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని కమిషనర్ మేఘస్వరూప్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంతో కలిసి గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, అదనపు కమిషనర్ రమణారెడ్డి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో సీఈవో ఏబీ రామ్‌ప్రసాద్, చైర్‌పర్సన్ ఎం.లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరా, జీఎం సురేఖారాణి, డీజీఎం సుఖదేవబాబు, యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణలో బిజినెస్ మేనేజర్ టి.విజయభాస్కర్, చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి, అకౌంట్స్ మేనేజర్ సుధాకర్ రెడ్డి జెండా ఎగురవేశారు. మార్కెట్‌యార్డు కార్యాలయ ఆవరణలో సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఆర్.జయలక్ష్మి, చైర్మన్ ఏ.ఫయాజ్, డైరెక్టర్లు, సిబ్బంది వేడుకలు నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపీ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖ కారాల్యయాల్లో జెండా వందనం చేశారు.

ఆత్మకూరు: ఆత్మకూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రఘునాథ్, ఎంపీపీ సుబ్బరహేమలత, వైస్ ఎంపీపీ నీలిమ తదితరులు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ షర్మిల జాతీయ జెండా ఎగరవేశారు. కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులు నాటకాలు, నృత్యాలతో అలరించారు.

దేశాభివృద్ధికి పాటుపడుదాం

రాప్తాడు: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు జరిపారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మునీర్ అహమ్మద్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మల్లికార్జున జెండా ఆవిష్కరించారు.

మురిసిన మువ్వన్నెల జెండా

అనంతపురం కల్చరల్: స్థానిక ఎల్‌కేపీలో అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, పద్మజ, సీనియర్ రంగస్థల కళాకారులు వేడుకలు జరుపుకున్నారు. సుభాష్ రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ప్రభాకరగుప్తా, కవి రియాజుద్దీన్ మాట్లాడారు. హెచ్చెల్సీకాలనీ లో నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి ని భరతమాతగా అలంకరించారు. కార్పొరేటర్ గురు శేఖర బాబు ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు ఆలపించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ వైద్య కళాశాలలో డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావు, సర్వజనాస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు, డీఎంహెచ్ఓ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ భ్రమరాంబదేవి జెండా ఆవిష్కరించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.

అనంతపురం సెంట్రల్: రవాణాశాఖ కార్యాలయంలో ఉపరవాణా కమిషనర్ వీర్రాజు జెండా ఎగురవేశారు. ఆర్టీఓ సురేష్‌నాయుడు, ఎంవీఐలు శ్రీనివాసులు, సునీత, అతికనాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం ఎడ్యుకేషన్: నగరంలోని వివిధ స్కూళ్లు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి

అనంతపురం: దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని జేఎన్‌టీయూఏ వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాసరావు అన్నారు. జేఎన్‌టీయూఏలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎన్‌సీసీ, ఎంబీఏ, సివిల్, మెకానికల్, ఈఈఈ, ఈసీఈ, కెమికల్, సీఎస్ఈ, ఎంసీఏ కోర్సుల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ ఈ. కేశవ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణకాంతి, పాలకమండలి సభ్యుడు డాక్టర్ ఎం. రామశేఖర్ రెడ్డి స్పోర్ట్స్ కౌన్సిల్ డైరెక్టర్ జోజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూకు రూ.40 కోట్ల నిధులు: ఎస్కేయూకు అదనంగా రూ.40 కోట్ల నిధులు రానున్నట్లు వీసీ ప్రొఫెసర్ హుస్సేన్ రెడ్డి అన్నారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతర వర్సిటీ క్యాంపస్‌లో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. కృష్ణకుమారి, పాలకమండలి సభ్యులు డాక్టర్ కే. అనిత, సీడీసీ డీన్ డాక్టర్ కే. రాంగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ బి. రవిప్రసాద రావు, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ, ప్రొఫెసర్ వి. రఘునాథ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. మురళీధర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

- సెంట్రల్ లైబ్రరీలో సంస్థ చైర్ పర్సన్ ఎల్ఎం ఉమా దేవి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్ రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి సుబ్బరత్నమ్మ, ఇంతియాజ్ అహమ్మద్, శివశంకర్ ప్రసాద్, ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.
- అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో చైర్మన్ అనంతరాముడు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సీఈఓ నరసింహా రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నలిని పాల్గొన్నారు.

రేంజ్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

అనంతపురం క్రైం: అనంతపురం రేంజ్ కార్యాలయంలో డీఐజీ ఆర్ ఎస్ అమ్మిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డీఐజీ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా సొంత రాజ్యాంగం లేదన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏఆర్ డీఎస్పీ మునిరాజా, డీఐజీ కార్యాలయ మేనేజర్ మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం టవర్‌క్లాక్: బీజేపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. నాయకులు రత్నమయ్య, అశోక్ రెడ్డి, అశోక్, రాజేష్, రవిరాజు, వినోద్, ఇలియాజ్, అనంతకుమారి, నాగేంద్ర,రంజిత్ పాల్గొన్నారు.



ముప్వన్నెల జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి



జెండా ఎగుర వేస్తున్న ఉపరవాణా కమిషనర్ వీర్రాజు



లలితకళా పరిషత్తులో జెండాకు వందనం చేస్తున్న కవులు, కళాకారులు



విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో వేడుకలు



రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి



త్రివర్ణపతాక అలంకారంలో నసనకోట ముత్యాలమ్మ



సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న వీసీ ఎస్ఏ కోరి



జెండా వందనం చేస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ ఏ.ఫయాజ్, సెలెక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి

వైఎస్సార్ బీమా నగదు అందజేత



వీరయ్య నాయక్ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: నగదును నగరానికి చెందిన పలు కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ బీమా నగదును ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం అందించారు. నగరంలోని 47వ డివిజన్‌కు చెందిన వీరయ్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా నగదు రూ.5 లక్షలు, 50, 46వ డివిజన్లలో రజక ఈశ్వరమ్మ, బండి రామాంజనేయులు, వడ్డే శ్రీనివాసులు, పసువుల రాజేశ్వరి కుటుంబ సభ్యులు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారన్నారు. కుల,మత పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గురుశేఖర్ బాబు, దుర్గాదేవి, రాజేశ్వరి, నాయకులు రామచంద్ర, దాదు, తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్ష కేంద్రం ప్రారంభం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న దృశ్యం

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష క్యాంప్‌ను వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ క్యాంపు 26, 27 తేదిలలో నిర్వహిస్తున్నామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మమత తెలిపారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఈ క్యాంప్ మన కళాశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి చాలా ఉపయోగకరమన్నారు. వీసీ జీవీఆర్ శ్రీనివాస మొదటగా కంటి పరీక్ష చేయించుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్ , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య అరుణ కాంతి, ఆచార్య దుర్గా ప్రసాద్, ఆచార్య సుజాత, ఆచార్య శోభా బిందు , ఆచార్య మాధవి , డాక్టర్ రామ శేఖర రెడ్డి, డాక్టర్ శారద, కల్యాణి రాధా, అజిత , బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పని చేస్తేనే గుర్తింపు



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎంపీడీఓ సాల్మన్

రాప్తాడు: వృత్తిని దైవంగా భావించి, చిత్తశుద్ధితో పని చేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ సాల్మన్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాప్తాడు ఎంపీడీఓ సాల్మన్ ఉత్తమ ఎంపీడీఓగా ఎంపిక కావడంతో శుక్రవారం అనంతపురంలోని పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీగా అవార్డును అందుకున్నారు.

రజక సంఘం జిల్లా మహాసభ రేపు

అనంతపురం టవర్‌క్లాక్: జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న లలిత కళాపరిషత్‌లో మహాసభ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి శిక్షణ

అనంతపురం సెంట్రల్: ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులకు శని, ఆదివారం గార్లదిన్నె మండలం కోటంక గుంటి సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో శిక్షణ తరగతులు (రెసిడెన్షియల్) నిర్వహిస్తున్నట్లు ఎన్ఎంయూఏ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైం: స్థానిక టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని హమాలీ కాలనీకి చెందిన చాకలి ఓబుళేసు (56) కడుపునొప్పి తాళలేక విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు.. హమాలీ కాలనీకి చెందిన చాకలి ఓబుళేసు చాలా కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. భార్య కూడా అనారోగ్యం బాధపడుతోంది. కడుపునొప్పి తాళలేక విషపు గుళికలు మింగాడు. కుటుంబ సభ్యులు అతన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స ప్రారంభించేలోపు మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైన్సు మెటీరియల్ వితరణ



దాతలను సన్మానిస్తున్న దృశ్యం

ఆత్మకూరు: స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులకు పాఠశాల 1984 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మల్లికార్జునరెడ్డి, అనురాధ పాఠశాలకు రూ.1.35 లక్షలు విలువ చేసే సైన్స్ మెటీరియల్ శుక్రవారం అందించారు. సనప ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు.